క్లుప్తంగా

ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందించాలి

హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు



మాట్లాడుతున్న ఆర్డీవో రమేశ్‌బాబు

హుజూరాబాద్: ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందించేందుకు సహకరించాలని హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ కనకయ్య, నాయకులు సొల్లు బాబు, రాజేశం, తూర్పాటి రాజు, మధుకర్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మానకొండూర్: ఎస్సీ వర్గీకరణ సదస్సును జయప్రదం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నాయకులు మండల కేంద్రంలో గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర సంపత్‌కుమార్ మాట్లాడారు. 10న కరీంనగర్‌లోని పద్మానగర్ ఇందిరాగార్డెన్‌లో సదస్సు నిర్వహించనున్నామని సదస్సుకు భారీ సంఖ్యలో మాదిగలు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో మాదిగల ఐక్యవేదిక మానకొండూర్ మండల కన్వీనర్ జీడి శ్యాం సుందర్, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కోండ్ర సురేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి సహదేవ్, చలిగంటి ఓదెలు, ఎల్కపల్లి పోలు, చలిగంటి సంపత్, ఆకునూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

‘అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు’

హుజూరాబాద్: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గూర్చి మాట్లాడే అర్హత ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి లేదని యువజన కాంగ్రెస్ నాయకుడు టేకుల శ్రావణ్ అన్నారు. గురువా మండల కేంద్రంలో మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి అర్థరహిత ఆరోపణలు చేస్తూ నవ్వుల పాలవుతున్నారని, కవ్వంపల్లి సత్యనారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజలు వర్షాలతో కష్టాల్లో ఉంటే పట్టించుకోని కౌశిక్‌రెడ్డికి కవ్వంపల్లిని విమర్శించే హక్కు లేదని, అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు.

‘విమర్శలు మానుకోవాలి’

వీణవంక: రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాసాడి మాధవరావు అన్నారు. మండలంలోని బేతిగల్ గ్రామంలో మాట్లాడారు. వరదలతో నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని, ప్రజలు గమనిస్తున్నారని, నియోజకవర్గాన్ని ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి చేస్తుందన్నారు.

భూ కబ్జాపై ఫిర్యాదు

జమ్మికుంట: పట్టణంలోని పాత మున్సిపల్ కారాలయం పక్కన ఉన్న(పెసరు బండ) ప్రభుత్వ భూమి కబ్జాపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండీ అక్బర్‌పాషా, సామాజిక కార్యకర్త గుర్రపు మహేంద్రనాథ్‌గౌడ్ హెచ్‌ఆర్సీ(మానవ హక్కుల కమిషన్)సీసీఎల్ఏలకు తహసీల్దార్, కమిషనర్, కబ్జాదారులను ప్రతివాదులుగా చేర్చుతూ రిజిస్ట్రార్ పోస్ట్‌ద్వారా గురువారం ఫిర్యాదు చేశారు. 2018లో అడ్వకేట్ జనరల్ కమిషన్, మండల సర్వేయర్లు పెసరు బండను ప్రభుత్వ భూమిగా ధృవీకరించారని, ఆ స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేసి రాత్రికి రాత్రే ప్రహరీ నిర్మిస్తే తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా డివిజన్ సర్వేయర్‌తో సర్వే చేయించి కబ్జాదారుడికి అనుకూలంగా ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా నివేదిక అందించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈక్రమంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తుండగా పోలీసులతో భగ్నం చేయించి, తమపై పోలీసులకు ఫిర్యాదు చేశారని, ప్రభుత్వ భూమిని కాపాడాలని, అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో బీజేపీ నాయకులు

రామడుగు: మండలంలోని షానగర్ గ్రామంలో గురువారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించారు. కార్యక్రమంలో నాయకులు జిట్టవేని అంజిబాబు, భాస్కరాచారి, కట్ల రవీందర్, కొత్త రమేశ్, మాదం శ్రీధర్, బేతి అజయ్, మాడి శెట్టి రాహుల్, అరవింద్, మదన్, శివ, అజయ్ పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



జమ్మికుంట: గుడిమిల్ల బలరాంకు ప్రశంస పత్రం, అవార్డు అందిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి



చొప్పదండి: మదర్‌థెరిసా స్కూల్ కరస్పాండెంట్ వినోద్‌ను సన్మానిస్తున్న కలెక్టర్

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయా కళాశాలలు, పాఠశాలల్లో అధ్యాపకులు, టీచర్లను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమానికి అధికారులు, నాయకులు హాజరై మాట్లాడారు. అన్నివృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, ప్రతి ఒక్కరి విజయం వెనుక ప్రోత్సహించిన ఉపాధ్యాయులు ఉంటారని పేర్కొన్నారు. క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నతంగా ఎదగాలని సూచించారు. తల్లిదండ్రుల తర్వాత పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని, ఉపాధ్యాయుడి పాత్ర, ప్రాధాన్యతను వివరించారు. నిత్య విద్యార్థిగా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, వారి ఉన్నతికి తోడ్పడాలని కోరారు. విద్యార్థులు జీవితంలో మంచిగా స్థిరపడినప్పుడే నిజమైన ఆనందం ఉంటుందని ఉపాధ్యాయులు అన్నారు. జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాల టీచర్ గుడిమిల్ల బలరాం కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా గురువారం ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. చొప్పదండి మండలం మదర్‌థెరిస్సా పాఠశాల కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్‌ను కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి ఘనంగా సన్మానించారు.





హుజూరాబాద్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు, టీచర్లను సన్మానిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు



ఇల్లందుకుంట: కనగర్తి గ్రామంలో..



ఇల్లందకుంట: మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఇల్లందకుంట: శ్రీరాములపల్లిలో...



చిగురుమామిడి: గాగిరెడ్డిపల్లిలో టీచర్లను సన్మానిస్తున్న ఎంపీడీవో ఖాజామొయినొద్దీన్



తిమ్మాపూర్: టీచర్లను సన్మానిస్తున్న మన్నెంపల్లి మాజీ సర్పంచ్ అనిల్‌గౌడ్



గంగాధర: గర్షకుర్తిలో ప్రధానోపాధ్యాయులతో లయన్స్‌క్లబ్ సభ్యులు



శంకరపట్నం: టీచర్స్ డేలో మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, స్టూడెంట్స్

‘ప్రజలను పట్టించుకోకుండా పైరవీలు’



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్: వరదలతో నియోజకవర్గంలోని కల్వర్టులు, రోడ్లు ధ్వంసమై, పంటలు దెబ్బతిని, ఇళ్లు కూలిపోతే ప్రజల బాధలను పట్టించుకోకుండా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సెక్రటేరియట్ చుట్టూ పైరవీలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆరోపించాబీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వర్షాల వల్ల ఎంత నష్టం జరిగిందో ఇప్పటి వరకూ అధికార యంత్రాంగం అంచనాకు రాకపోవడం సిగ్గు చేటని, కనీసం అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. రైతులకు, ప్రజానీకానికి ధైర్యం చెప్పాల్సిన ఎమ్మెల్యే కమీషన్లపల్లిగా మారారన్నారు. మానకొండూర్ సీఐ పోస్టింగ్ విషయంలో మీ జోక్యం ఏంటని ప్రశ్నించారు. సమావేశంలో జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, ఎలగందుల సుదర్శన్, సాయవేని రాజు, నాయకుల శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, కేతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నిరసన**

మానకొండూర్‌రూరల్: ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన తెలిపారు. వివాదాస్పద ఆర్డర్లను రద్దు చేయాలని, ఉద్యోగులకు ఏపీఎస్ఈబీరూల్స్ వర్తింప జేయాలన్నారు.

- **రైతుల వివరాల నమోదు**

జమ్మికుంట: మండలంలోని వావిలాల గ్రామంలో వ్యవసాయ అధికారులు గురువారం రేషన్‌కార్డు లేని రుణమాఫీ కానీ రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కార్యక్రమం నిర్వహించారు.

- **సంపత్ కుటుంబానికి అండగా బీఆర్‌ఎస్**

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్ గ్రామానికి చెందిన బోయిని సంపత్ గుండెపోటుతో మృతిచెందగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య గురువారం మృతదేహానికి నివాళి అర్పించారు. సంపత్ కుటుంబానికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

- **వైద్యశిబిరాలు**

గంగాధర: మండలంలోని మధురానగర్ చౌరస్తాలో గురువారం గంగాధర లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నవీన హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ డాక్టర్లు పర్వానుద్దీన్, మహోన్నత ఆధ్వర్యంలో మండలంలోని మాచనపల్లి, పట్టణంలోని 24వ వార్డుల్లో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. 12 మంది జ్వర పీడితుల రక్త నమూనాలు ల్యాబ్‌కు పంపించారు. ధర్మారంలో డాక్టర్ విజయ్‌కుమార్, శాయంపేటలో డాక్టర్ సంధ్యారాణి అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేసి పెరుగుదల, సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.

- **పోషణ మాసోత్సవాలు**

శంకరపట్నం: మండలంలోని అంగన్‌వాడీకేంద్రాల్లో గురువారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. మొలంగూర్, కాచాపూర్, చింతగుట్ట, కరీంపేటలో చిన్నారులకు పోషకాహారం పంపిణీ చేశారు.

- **హుజూరాబాద్ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్**

హుజూరాబాద్: హుజూరాబాద్ మండలం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం గౌరవ సలహాదారు ఐత రాజేందర్, జిల్లా అధ్యక్షుడు సిరి రవి, ప్రధాన కార్యదర్శి తుమ్మ చందు ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా మాచర్ల రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా దూలం చిరంజీవి, ఉపాధ్యక్షుడిగా ఎండీ యాకూబ్ అలీ, కోశాధికారిగా ఎడ్ల కుమార్, సహాయ కార్యదర్శులు, ఆర్గనైజర్ సెక్రటరీలు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

- **గొడిశాల పరమేశ్‌కి డాక్టరేట్**

హుజూరాబాద్: మండలంలోని తుమ్మనపల్లి గ్రామానికి చెందిన గొడిశాల పరమేశ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి జంతుశాస్త్ర విభాగంలో డాక్టరేట్ సాధించాడు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూనే ‘మధ్యతరహా రిజర్వాయర్లలో చేపల ఉత్పత్తి, పెంపుదల అవకాశాలు, సవాళ్లు, ఏ కేస్ స్టడీ ఆఫ్ రంగనాయకసాగర్, మిడ్‌మానేర్ డ్యాం’ అనే అంశంపై సీనియర్ ప్రొఫెసర్ రెడ్యానాయక్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు పీహెచ్‌డీ పట్టా పొందారు. ఆరేళ్లుగా హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోధిస్తున్న పరమేశ్ ఇటీవల సాధారణ బదిలీల్లో వరంగల్‌కు బదిలీ అయ్యారు. ఆయనను తల్లిదండ్రులు, గ్రామంలోని పలువురు అభినందించారు.ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీజీ, పీహెచ్‌డీ పట్టాలు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పరిశోధనలో తనకు సహకరించిన సహ ఆచార్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు పరమేశ్ కృతజ్ఞతలు తెలిపాడు.

గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024–25 సంవత్సరానికి తెలుగు, బోటనీ, గ్రాఫ్ ప్రొడక్షన్, డైరీ సైన్స్ సబ్జెక్టులు బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్ గురువారం ప్రకటనలో తెలిపారు. పీజీలో ఓసీ, బీసీలు 55శాతం, ఎస్సీ, ఎస్టీలు 50 శాతం మార్కులు ఉండాలన్నారు. పీహెచ్‌డీ, సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు 9వ తేదీ సాయంత్రంలోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

రూ.96 వేల స్టడీ మెటీరియల్ అందజేత



విద్యార్థులకు మెటీరియల్ అందిస్తున్న ప్రిన్సిపాల్

చొప్పదండి: రుక్మాపూర్ శివారు మోడల్ స్కూల్ ఇంటర్ సెకండియర్ ఎంపీసీ, బైపీసీలో టాపర్‌గా నిలిచిన ఎనిమిది మంది విద్యార్థులకు ప్రిన్సిపాల్ రమేశ్ రూ. 96 వేలు విలువ చేసే జేఈఈ మెయిన్స్, నీట్ మెటీరియల్స్‌ను గురువారం అందించారు. విజ్ఞాన జ్యోతి ఫౌండేషన్ ద్వారా మెటీరియల్ మంజూరైందన్నారు. న్యూఢిల్లీలోని ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఉపయోగపడేలా స్టడీ మెటీరియల్ అందించేందుకు కృషి చేసిన జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ మంగతాయారు, కోఆర్డినేటర్ అబ్దుల్ రహమాన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

‘నవోదయ’లో స్వయంపాలన



ప్రిన్సిపాల్ మంగతాయరును సన్మానిస్తున్న యూబీఐ అధికారులు

చొప్పదండి: జవహర్ నవోదయ విద్యాలయంలో గురువారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. పన్నెండో తరగతి విద్యార్థి పి.అక్షయ ప్రిన్సిపాల్‌గా, శ్రీవర్ధన్ వైస్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. అనంతరం చొప్పదండిలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు నవోదయ ప్రిన్సిపాల్ మంగతాయరు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



సిరిపురం సవిత, ప్రైవేటు ఎంప్లాయ్

చొప్పదండి: పట్టణంలోని బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయసూచికలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఏ బస్సు ఎప్పుడు వస్తుందో తెలియక అయోమయానికి గురవుతున్నారు. బస్టాండ్‌లోని పిల్లర్లకు వ్యాపార ప్రకటన బోర్డులున్నాయి కానీ ఉట్నూర్, ఆదిలాబాద్, హైదరాబాద్, వరంగల్, గుంటూరు తదితర పట్టణాలకు వెళ్లే బస్సులు ఎక్కడ నిలుస్తాయో తెలియక పరేషాన్ అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మల్లయ్య, కరీంనగర్ -2 డిపో మేనేజర్, సెల్ నం : 9959225921

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతీరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి-కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్-కాజీపేట్-సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్-భద్రాచలం రోడ్ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది,బుధ,గురు)-ఎంజీఆర్ చెన్నైసెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్-కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)- శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)- లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు

ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, తదితరులు

ఇల్లందకుంట: హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు గురువారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు కాకుండా ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందించేలా ప్రభుత్వం మార్పులు చేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి షాలినిరెడ్డి, మాజీ సర్పంచులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మట్టి గణేశ్ ప్రతిమల పంపిణీ



గణేశ్ ప్రతిమల పంపిణీలో చైర్‌పర్సన్ రాధిక

హుజూరాబాద్: మున్సిపల్ పరిధిలోని 28వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికశ్రీనివాస్ గురువారం మట్టి గణేశ్ ప్రతిమలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు అందరూ మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు.

బ్రిడ్జీలు నిర్మించాలి

గన్నేరువరం: గుండ్లపల్లి నుంచి గన్నేరువరంతో పాటు వివిధ రోడ్డు మార్గాల్లో హైలెవల్ బ్రిడ్జీలు నిర్మించాలని రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బామండ్ల రవీందర్, కార్యదర్శి మాశం ఆంజనేయులు గురువారం ఇన్‌చార్జి తహసీల్దార్ నర్సింహాచారికి వినతిపత్రం అందజేశారు. గుండ్లపల్లి-గునుకులకొండాపూర్, జంగపల్లి-హన్మాజిపల్లె, గన్నేరువరం-చొక్కారావుపల్లె, ఖాసీంపేట-పారువెల్ల, చీమలకుంటపల్లె-బేగంపేట మధ్య లోలెవల్ వంతెనలపై నుంచి వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఏటా రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

మొరాయించిన ఆర్టీసీ బస్సు

రామడుగు: మండల కేంద్రం సమీపంలో హైలెవల్ వంతెన పనులను రెండు మూడు రోజులుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దగ్గరుండి పూర్తి చేయించారు. గురువారం వంతెనపై నుంచి వాహనాల రాకపోకలను ప్రారంభించే సమయంలో గోపాల్‌రావుపేట నుంచి పెగడపల్లికి వెళ్లే ఆర్టీసీ బస్సు వంతెనపైకి ఎక్కుతుండగా మట్టిలో దిగబడింది. బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఉండడంతో డ్రైవర్ ఎంత ప్రయత్నించిన ముందుకుకదలేదు. దీంతో ప్రయాణికులు, నాయకులు బస్సును నెట్టడంతో మట్టిలో నుంచి బయటకు వచ్చింది.